| అపొస్తలుల కార్యములు 23వ అధ్యాయము | | Acts 23 |
|---|---|---|
| పౌలు మహాసభ వారిని తేరి చూచి – సహోదరులారా, నేను నేటి వరకు కేవలము మంచి మనస్సాక్షి గలవాడనై దేవుని యెదుట నడచుకొనుచుంటినని చెప్పెను. | 1 | And Paul, earnestly beholding the council, said, Men and brethren, I have lived in all good conscience before God until this day. |
| అందుకు ప్రధాన యాజకుడైన అననీయ – అతని నోటి మీద కొట్టుడని దగ్గర నిలిచియున్న వారికి ఆజ్ఞాపించగా, | 2 | And the high priest Ananias commanded them that stood by him to **smite** him on the mouth. 1st Cor 4:11 |
| పౌలు అతని చూచి – సున్నము కొట్టిన గోడా, దేవుడు నిన్ను కొట్టును. నీవు ధర్మశాస్త్రము చొప్పున నన్ను విమర్శింప కూర్చుండి, ధర్మశాస్త్రమునకు విరోధముగా నన్ను కొట్టను ఆజ్ఞాపించుచున్నావా? అనెను. | 3 | Then said Paul unto him, God shall smite thee, thou **whited** wall: for sittest thou to judge me after the law, and commandest me to be smitten contrary to the law? Matt 23:27 |
| దగ్గర నిలిచియున్న వారు – నీవు దేవుని ప్రధాన యాజకుని దూషించెదవా ? అని అడిగిరి. | 4 | And they that stood by said, Revilest thou God's high priest? |
| అందుకు పౌలు – సహోదరులారా, ఇతడు ప్రధాన యాజకుడని నాకు తెలియలేదు – నీ ప్రజల అధికారిని నిందింపవద్దు అని వ్రాయబడియున్నదనెను. | 5 | Then said Paul, I wist not, brethren, that he was the high priest: for it is written, Thou shalt not speak evil of the ruler of thy people. Exod 22:28 |
| వారిలో ఒక భాగము సద్దూకయ్యులును, మరియొక భాగము పరిసయ్యులై యున్నట్టు పౌలు గ్రహించి–సహోదరులారా,నేను పరిసయ్యుడను, పరిసయ్యుల సంతతి వాడను మనకున్న నిరీక్షణను గూర్చియు, మృతుల పునరుత్థానమును గూర్చియు నేను విమర్శింపబడుచున్నానని సభలో బిగ్గరగా చెప్పెను. | 6 | But when Paul perceived that the one part were Sadducees, and the other Pharisees, he cried out in the council, Men and brethren, I am a Pharisee, the son of a Pharisee: of the hope and resurrection of the dead I am called in question. |
| అతడాలాగు చెప్పినప్పుడు పరిసయ్యులకును సద్దూకయ్యుల కును కలహము పుట్టినందున, ఆ సమూహము రెండు | 7 | And when he had so said, there arose a dissension between the Pharisees and the Sadducees: and the multitude was divided. |
| పక్షములాయెను. సద్దూకయ్యులు పునరుత్థానము లేదనియు, దేవదూత యైనను ఆత్మయైనను లేదనియు చెప్పుదురు గాని, పరిసయ్యుల రెండును కలవని ఒప్పుకొందురు. | 8 | For the Sadducees say that there is no **resurrection**, neither angel, nor spirit: but the Pharisees confess both. Matt 22:23, 1st Cor 15:12, 2nd Tim 2:18 |
| అప్పుడు పెద్ద గొల్లు పుట్టెను పరిసయ్యుల పక్షముగానున్న శాస్త్రులలో కొందరు లేచి– ఈ మనుష్యుని యందు ఏ దోషమును మాకు కనబడలేదు ఒక ఆత్మయైనను దేవదూత యైనను అతనితో మాటలాడి యుంటే మాటలాడి యుండ వచ్చునని చెప్పుచు తగవులాడిరి. | 9 | And there arose a great cry: and the scribes that were of the Pharisees' part arose, and strove, saying, We find no evil in this man: but if a spirit or an angel hath spoken to him, let us not fight against God. |
| కలహ మెక్కువైనప్పుడు వారు పౌలును చీల్చివేయుదు రేమోయని సహస్రాధిపతి భయపడి – మీరు వెళ్లి వారి మధ్య నుండి అతనిని బలవంతముగా పట్టుకొని కోటలోనికి తీసుకొని రండని సైనికులకు ఆజ్ఞాపించెను. | 10 | And when there arose a great dissension, the chief captain, fearing lest Paul should have been pulled in pieces of them, commanded the soldiers to go down, and to take him by force from among them, and to bring him into the castle. |
| ఆ రాత్రి ప్రభువు అతని యొద్ద నిలుచుండి – "ధైర్యముగా ఉండుము, యెరూషలేములో నన్ను గూర్చి నీవేలాగు సాక్ష్యమిచ్చితివో ఆలాగున రోమాలో కూడా సాక్ష్యమియ్య వలసియున్నది" అని చెప్పెను. | 11 | And the night following the Lord stood by him, and said, ***Be of good cheer, Paul: for as thou hast testified of me in Jerusalem, so must thou bear witness also at Rome.*** |
| ఉదయమైనప్పుడు యూదులు కట్టుకట్టి, తాము పౌలును చంపువరకు అన్న పానములు పుచ్చుకొనమని ఒట్టు పెట్టుకొనిరి. | 12 | And when it was day, certain of the Jews **banded** together, and bound themselves under a curse, saying that they would neither eat nor drink till they had killed Paul. Gen 37:18,1st Sam 19:1, Psa 31:13, 94:21, Matt 27:1 |
| ఈ కుట్రలో చేరిన వారు నలువది మంది కంటె ఎక్కువ. | 13 | And they were more than forty which had made this conspiracy. |
| వారు ప్రధాన యాజకుల యొద్దకును పెద్దల యొద్దకును వచ్చి – మేము పౌలును చంపువరకు ఏమియు రుచి చూడమని గట్టిగా ఒట్టు పెట్టుకొని యున్నాము. | 14 | And they came to the chief priests and elders, and said, We have bound ourselves under a great curse, that we will eat nothing until we have slain Paul. |
| కాబట్టి మీరు మహాసభతో కలిసి అతనిని గూర్చి మరి పూర్తిగా విచారించి తెలిసికొన బోవునట్టు అతనిని మీ యొద్దకు తీసుకొని రమ్మని సహస్రాధిపతితో | 15 | Now therefore ye with the council signify to the chief captain that he bring him down unto you to morrow, as though ye would enquire something more perfectly |

| | | |
|---|---|---|
| మనవి చేయుడి అతడుదగ్గరకు రాకమునుపే మేమతని చంపుటకు సిద్ధపడి యున్నామని చెప్పిరి. | | concerning him: and we, or ever he come near, are ready to kill him. |
| అయితే పౌలు మేనల్లుడు వారు పొంచి యున్నారని విని వచ్చి కోటలో ప్రవేశించి పౌలుకు ఆ సంగతి తెల్పెను. | 16 | And when Paul's sister's son heard of their lying in wait, he went and entered into the castle, and told Paul. |
| అప్పుడు పౌలు శతాధిపతులలో నొకనిని తన యొద్దకు పిలిచి - ఈ చిన్నవానిని సహస్రాధిపతి యొద్దకు తోడుకొని పొమ్ము, ఇతడు అతనితో ఒక మాట చెప్పుకొనవలెనని యున్నాడనెను. | 17 | Then Paul called one of the centurions unto him, and said, Bring this young man unto the chief captain: for he hath a certain thing to tell him. |
| శతాధిపతి సహస్రాధిపతి యొద్దకు అతని తోడుకొని పోయి, - ఖైదీయైనన పౌలు నన్ను పిలిచి, నీతోఒక మాట చెప్పుకొన వలెనని యున్న ఈ పడుచువానిని నీ యొద్దకు తీసుకొని పొమ్మని నన్ను అడిగెనని చెప్పెను. | 18 | So he took him, and brought him to the chief captain, and said, Paul the prisoner called me unto him, and prayed me to bring this young man unto thee, who hath something to say unto thee. |
| సహస్రాధిపతి అతని చెయ్యి పట్టుకొని అవతలకు తీసుకొని పోయి - నీవు నాతో చెప్పుకొనవలెనని యున్నదేమని ఒంటరిగా అడిగెను. | 19 | Then the chief captain took him by the hand, and went with him aside privately, and asked him, What is that thou hast to tell me? |
| అందుకతడు - నీవు పౌలును గూర్చి సంపూర్తిగా విచారింప బోవునట్టు అతనిని రేపు మహాసభ యొద్దకు తీసుకొని రావలెనని నిన్ను వేడుకొనుటకు యూదులు కట్టుకట్టి యున్నారు. వారి మాటకు నీవు సమ్మతింపవద్దు, | 20 | And he said, The Jews have agreed to desire thee that thou wouldest bring down Paul to morrow into the council, as though they would enquire somewhat of him more perfectly. |
| వారిలో నలువది మంది కంటె ఎక్కువమంది మనుష్యులు అతని కొరకు పొంచియున్నారు. వారు అతని చంపువరకు అన్నపానములు పుచ్చుకొనమని ఒట్టు పెట్టుకొని యున్నారు ఇప్పుడు నీ యొద్ద మాట తీసుకొనవలెనని కనిపెట్టుకొని సిద్ధముగా ఉన్నారని చెప్పెను. | 21 | But do not thou yield unto them: for there lie in wait for him of them more than forty men, which have bound themselves with an oath, that they will neither eat nor drink till they have killed him: and now are they ready, looking for a promise from thee. |
| అందుకు సహస్రాధిపతి - నీవు ఈ సంగతి నాకు తెలిపితివని ఎవనితోను చెప్పవద్దని ఆజ్ఞాపించి ఆ పడుచువానిని పంపివేసెను. | 22 | So the chief captain then let the young man depart, and charged him, See thou tell no man that thou hast shewed these things to me. |
| తరువాత అతడు శతాధిపతులలో ఇద్దరిని తన యొద్దకు పిలిచి - కైసరయ వరకు వెళ్లుటకు ఇన్నూరుమంది సైనికులను డెబ్బది మంది గుఱ్ఱపు రౌతులను ఇన్నూరు మంది ఈటెల వారిని రాత్రి తొమ్మిది గంటలకు సిద్ధపరచి, | 23 | And he called unto him two centurions, saying, Make ready two hundred soldiers to go to Caesarea, and horsemen threescore and ten, and spearmen two hundred, at the third hour of the night; |
| పౌలును ఎక్కించి అధిపతియైన ఫేలిక్సు నొద్దకు భద్రముగా తీసుకొని పోవుటకు గుఱ్ఱములను సిద్ధపరచుడని చెప్పెను. | 24 | And provide them beasts, that they may set Paul on, and bring him safe unto Felix the governor. |
| మరియు ఈ ప్రకారముగా ఒక పత్రిక వ్రాసెను- | 25 | And he wrote a letter after this manner: |
| మహా ఘనత వహించిన అధిపతియైన ఫేలిక్సుకు క్లౌదియ లూసియ వందనములు - | 26 | Claudius Lysias unto the most excellent governor Felix sendeth greeting. |
| యూదులు ఈ మనుష్యుని పట్టుకొని చంపబోయినప్పుడు, అతడు రోమీయుడని నేను విని, సైనికులతోవచ్చి అతనిని తప్పించితిని. | 27 | This man was taken of the Jews, and should have been killed of them: then came I with an army, and rescued him, having understood that he was a Roman. |
| వారు అతనిని మీద మోపిన నేరమేమో తెలిసికొన గోరి నేను వారి మహాసభయొద్దకు అతనిని తీసుకొని వచ్చితిని. | 28 | And when I would have known the cause wherefore they accused him, I brought him forth into their council: |
| వారు తమ ధర్మశాస్త్రవాదములను గూర్చి అతని మీద నేరము మోపిరే గాని మరణమునకైనను, బంధకములకైనను తగిన నేరము అతనియందేమియు కనుపరచ లేదు. | 29 | Whom I perceived to be accused of questions of their law, but to have nothing laid to his charge worthy of death or of bonds. |
| అయితే వారు ఈ మనుష్యుని మీద కుట్ర చేయనైయున్నారని నాకు తెలియ వచ్చినందున, వెంటనే అతని నీ యొద్దకు పంపించితిని. నేరము మోపిన వారు కూడ అతని మీద చెప్పవలెనని యున్న సంగతి నీ యెదుట చెప్పుకొన నాజ్ఞాపించితిని. | 30 | And when it was told me how that the Jews laid wait for the man, I sent straightway to thee, and gave commandment to his accusers also to say before thee what they had against him. Farewell. |
| కాబట్టి అతడు వారికి ఆజ్ఞాపించిన ప్రకారము సైనికులు పౌలును రాత్రివేళ | 31 | Then the soldiers, as it was commanded them, took Paul, and brought him by night to Antipatris. |

| | | |
|---|---|---|
| అంతిపత్రికి తీసుకొనిపోయిరి. | | |
| మరునాడు వారతనితో కూడ రౌతులను పంపి తాము కోటకు తిరిగి వచ్చిరి. | 32 | On the morrow they left the horsemen to go with him, and returned to the castle: |
| వారు కైసరయకు వచ్చి అధిపతికి ఆ పత్రిక అప్పగించి పౌలును కూడ అతని యెదుట నిలబెట్టిరి. | 33 | Who, when they came to Caesarea and delivered the epistle to the governor, presented Paul also before him. |
| అధిపతి ఆ పత్రిక చదివినప్పుడు - ఇతడు ఏ ప్రదేశపు వాడని అడిగి, అతడు కిలికియ వాడని తెలిసికొని - నీ మీద | 34 | And when the governor had read the letter, he asked of what province he was. And when he understood that he was of Cilicia; |
| నేరము మోపువారు కూడ వచ్చినప్పుడు నీ సంగతిపూర్ణముగా విచారింతునని చెప్పి, హేరోదు అధికార మందిరములో అతనిని కావలియందుంచవలెనని ఆజ్ఞాపించెను. | 35 | I will hear thee, said he, when thine accusers are also come. And he commanded him to be kept in Herod's judgment hall. |